# తప్పుడు ప్రచారాలతో మీరు సాధించింది ఏమిటి

**- శిలాఫలకం ధ్వంసం అవాస్తవం**
**- కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన చిన్నారావు**



జనసముద్రం న్యూస్ అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట మండలం వేదంతపురం గ్రామంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఐ టి డి ఏ నిధులతో మంజూరైన గ్రామ పంచాయతీ భవనానికి మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు శంకుస్థాపన కొరకు సదరు కాంట్రాక్టర్ శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. జనవరి 18 తారీకు గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ హాజరవుతున్న తరుణంలో ఆ శిలాఫలకం అడ్డు ఉందని దానిని తొలగించి ఆఫీసులో పెట్టేందుకు అధికారులు దానిని వేరేచోట అమర్చారు గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో పదవులు అనుభవించిన వారు ఇప్పుడు పదవులు ముగిసే సరికి.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను చూసి జీర్ణించుకోలేని కొందరు నాయకులు ఆ శిలాఫలకాన్ని బయటకు తీసుకువచ్చి వేరే ప్రదేశంలో పెట్టి కాంగ్రెస్ నాయకులే తొలగించారని కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని. నిజంగా కాంగ్రెస్ పార్టీ నాయకులే తొలగించారని అనుకుంటే ప్రజల ముందు. బహిరంగ చర్చకు రావాలని అన్నారు.దీనికి అంతా కారణం ఏమిటి అంటే బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచును ప్రారంభోత్సవానికి ఆహ్వానించలేదని. అక్కుసుతో ప్రజా పాలన కార్యక్రమంలో గొడవలు పెట్టి ఆ శిలాఫలకాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులే తొలగించారని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తీవ్రంగా ఖండించారు. పార్టీపై నాయకులపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని లేనిపక్షంలో కెసిఆర్ కు పట్టిన గతే మీకు పడుతుందని ప్రజలు ఇచ్చిన ఓట్ల తీర్పుతో కెసిఆర్ వెళ్లి ఫామ్ హౌస్ లో కూర్చున్నారు. మీరు కూడా ఇంటికే పరిమితం అవుతారని. గత పది సంవత్సరాల కాలంలో ఒక రేషన్ కార్డు గాని పేదవానికి ఒక ఇల్లు కానీ కట్టి ఇచ్చిన దాఖలాలు లేవని దళిత బంధు విషయంలో పేదవానికి ఇవ్వవలసిన దళిత బంధు పది ఎకరాల నుంచి 20 ఎకరాల పామాయిల్ తోటలు ఉన్న బడా రైతులకు పదవులను అనుభవిస్తున్న సర్పంచులకు.దళిత బంధు పథకాన్ని అమలు చేశారని పేదవాడు పేదవాని గానే ఉండిపోయారని. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పొట్రు రామారావు. దాది వెంకటేశ్వరరావు. సంగీత సత్యనారాయణ. కూన దుర్గారావు. ఉప్పాడ హరి బ్రహ్మానందం. పైడి లవ రాజు. దాది సింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యలయ ప్రాంగణము నందు " ఓటరు దినోత్సవము"






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 23: జాతీయ ఓటరు దినోత్సవము తేది. 25.01.2025 సందర్భమును పురష్కరించుకొని గురువారం నాడు కలెక్టర్ కార్యలయ ప్రాంగణము నందు " ఓటరు దినోత్సవము" ప్రాముఖ్యతను పెంపొందించుకొనుటగాను కలెక్టర్ కార్యలయము లోని అన్ని డిపార్టుమెంటల మహిళ ఉద్యోగినుల కొరకు రంగవల్లి ( ముగ్గుల ) పోటీల కార్యక్రమము ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమము నందు 16 విభాగముల సంబందించిన మహిళ ఉద్యోగినులు పాల్గొన్నరు. ఇట్టి కార్యక్రమము లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా మహిళ సమాఖ్య, జిల్లాపంచాయితీ కార్యాలయం, రెవిన్యూ, పశుసంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ, స్త్రీ మరియు వికాలాంగుల శాఖ, మహిళ ఉద్యోగినులు పాల్గొన్నరు.

జిల్లా అధికారులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి రంగురంగుల ముగ్గులను పరిశీలించి మొదటి ప్రాధన్యతలో పశుసంవర్ధక శాఖ, రెండవ ప్రాదన్యతలో రెవిన్యూ శాఖ, మూడవ ప్రాధన్యతలో గ్రామీణాభివృద్ది సంస్థ లకు బహుమతులు గా ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు పాల్గొన్నారు

# నెరవేరిన కాసారం ప్రజల చిరకాల స్వప్నం

**- 2 కోట్ల 50 లక్షలతో కాసారం - గర్షకుర్తి గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి**
**- రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర మండలం కాసారం గ్రామ ప్రజల నిరీక్షణకు తెరపడింది. గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. కాసారం నుండి గర్శకుర్తి వరకు బీటీ రోడ్డు వేయిస్తామని ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణానికి రూ. 2.50 కోట్ల నిధులు మంజూరి చేయించారు. అధికారులను, కాంట్రాక్టర్ ను సమన్వయం చేస్తూ యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయించారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన కాసారం రోడ్డును పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. ఏ నాయకుడు కూడా రోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించి మరోసారి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

గురువారం గంగాధర మండలం కాసారం వద్ద నూతనంగా వేసిన రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం..వారుమాట్లాడారు.చొప్పదండి నియోజకవర్గంలోని పల్లెల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కాసారం గ్రామ ప్రజల చిరకాల స్వప్నం కాసారం గర్షకుర్తి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడమని తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ గ్రామానికి వచ్చినప్పుడు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఆరోజు ఇచ్చిన హామీని గుర్తుపెట్టుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.

నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పదంలో నిలుపుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గ గంగన్న, అట్లా రాజశేఖరరెడ్డి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, డైరెక్టర్లు రుద్ర మల్లేశం, పెంచాల చందు, మంత్రి మహేందర్, పడితే పల్లి కిషన్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్,వేముల అంజి , గుజ్జుల బాపురెడ్డి, బత్తిని సత్తయ్య, నగేష్, మేర్గ కొండయ్య,కోల పురం లక్ష్మణ్, అల్వాల తిరుపతి, రామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వొడ్నాల యగ్నేష్, రోహిత్ రెడ్డి, అనిల్ , సంపత్ అంగిరేకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహో త్సవంలో పాల్గొన్న గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా

జనవరి.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలతో కలసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.